క్లుప్తంగా

పీజీ అడ్మిషన్స్ కోసం హెల్ప్‌డెస్క్‌లు

తెయూ(డిచ్‌పల్లి) : కొత్తగా పీజీ అడ్మిషన్లు జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ యూనివర్సిటీలో గురువారం ఏబీవీపీ, మాస్ కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో వేర్వేరుగా హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. అడ్మిషన్స్ కోసం యూనివర్సిటీకి వచ్చే విద్యార్థులకు సహకరించేందుకు హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌లు కొనసాగుతున్నాయి.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



ధర్పల్లి: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని సీడీపీవో స్వర్ణలత అన్నారు. గురువారం మండల కేంద్రంలో పోషణ్ అభియాన్ మహోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లభించే పోషకాహారాన్ని గర్భిణులు, బాలింతలు తప్పకుండా తీసుకోవాలన్నారు. ఐదేళ్లలోపు చిన్నారులకు జంక్‌ఫుడ్ పెట్టకూడదని, కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు చిరుధాన్యాలు ఇవ్వాలని సూచించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రసాన, గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మాలతి, ఎంపీడీవో బాలకృష్ణ, మెడికల్ ఆఫీసర్ సుశాంత్ రెడ్డి, సూపర్‌వైజర్లు బుజ్జి, సరిత తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

నిజామాబాద్ నాగారం: జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో దోపిడీకి పాల్పడుతున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా ఇన్‌చార్జి సమీర్‌హైమద్ కలెక్టర్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. నగరంలోని ద్వారకమయి పిల్లల ఆస్పత్రిలో అప్పుడే పుట్టిన శిశువు ఆరోగ్యవంతంగా ఉన్నా ఊపిరితిత్తుల సమస్య ఉందని చెప్పి ఐదు రోజుల పాటు వారి వద్దే ఉంచుకొని రూ.46 వేల బిల్లు వేశారని పేర్కొన్నారు. ఇంత బిల్లు కట్టలేమని తగ్గించమని చిన్నారి తల్లితండ్రులు వేడుకున్నా పట్టించుకోలేదు. ఇలా జిల్లాలోని పలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో చాలా మంది దోపిడీకి పాల్పడుతున్నారని అన్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

14న గణపతి ఉత్సవ సంకీర్తన

నిజామాబాద్ రూరల్: వినాయక్‌నగర్‌లోని పంచముఖి హనుమాన్ మందిరం వద్ద ఉన్న గణేశ్ మండపం వద్ద ఈనెల 14న గణపతి ఉత్సవ సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు శ్రీమాన్ రామానందరాయ గౌరదాస్ ప్రభుజీ పేర్కొన్నారు. ఇస్కాన్ ఇందూరు కంతేశ్వర్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమాన్ని భక్తులు విజయవంతం చేయాలని కోరారు.

వెల్ఫేర్ బోర్డు స్కీంలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వొద్దు



నిజామాబాద్ రూరల్: భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డు స్కీంలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వొద్దని, ప్రభుత్వమే బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేస్తూ ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు కార్మిక శాఖ సహాయ కమిషనర్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముత్తెన్న, సుధాకర్, నాయకులు నరేందర్, వెంకన్న, రాజేశ్వర్, సాయరెడ్డి, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



జక్రాన్‌పల్లి: మండలంలోని బ్రాహ్మణ్‌పల్లి మాజీ సర్పంచ్, పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు శ్రీపతి శేఖర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ మునిపల్లి సాయరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం హైదరాబాద్‌లోని తన నివాసంలో శేఖర్‌కు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ.. చేనేత కార్మికులకు రుణమాఫీతో పాటు, సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు పోతె గంగాధర్, ఉపాధ్యక్షుడు సాగర్, రణదీర్, ప్రధాన కార్యదర్శి ఉట్నూర్ గంగాధర్, మాదరి సురేష్, గోడ ప్రణీత్, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.



మల్లారంలో పూజలు నిర్వహిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా



ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో..



కోటగల్లిలోని శ్రీశివపార్వతి గణేశ్ మండలిలో..

గణనాథుడికి ఘనంగా పూజలు



నగరంలోని డి-2 సెక్షన్ కార్యాలయంలో..



పెద్దబజార్‌లోని వైఎస్ఆర్ గణేశ్‌మండలిలో..



బోర్గాం(పి)లో అన్నదానం చేస్తున్న జైభారత్ గణేశ్ మండలి సభ్యులు



సిరికొండలో అన్నదానం చేస్తున్న శివపుత్ర గణేశ్ మండలి సభ్యులు

సాక్షి, నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాల్లో నిర్వాహకులు గణనాథుడికి ప్రత్యేక పూజలు, అన్నదానాలు నిర్వహించారు. ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో కుంకుమార్చన కార్యక్రమాన్ని చేపట్టారు. నగరంలోని డి-2 సెక్షన్ కార్యాలయంలో అధికారులు ఉద్యోగులు, సిబ్బంది పూజలు చేశారు. బోర్గాం(పి)లో జైభారత్ గణేశ్ మండలి సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మోపాల్ ఎస్సై యాదగిరి గౌడ్ ప్రారంభించారు. నగరంలోని మున్సిపాలిటీ వద్ద ఉన్న శుభం కరోతి గణపతికి పండ్ల అలంకరణ చేశారు.





సీతారాంనగర్‌కాలనీలో.. అంబర్‌పేటలో..



జక్రాన్‌పల్లి: అన్నదానం చేస్తున్న రెడ్డీస్ యూత్ సభ్యులు



నగరంలోని మున్సిపాలిటీ వద్ద..




ముబారక్‌నగర్ శ్రీ శివసాయి ఎన్‌క్లేవ్‌లో..

పూసలగల్లీలో ఆకర్షిస్తున్న సెట్టింగ్



ఖలీల్‌వాడి: నగరంలోని పూసలగల్లీలో ఉన్న బాలాజీ భవన్‌లో వేంకటేశ్వర భక్త గణేశ్ మండలిలో ఏర్పాటు చేసిన డెకరేషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మార్కండేయ స్వామి లింగాన్ని తలకు బాదుకోవడం, యముడు మార్కండేయుని కోసం తన వాహనం మీద రావడం, మార్కండేయ భక్తికి మెచ్చి శివుడు, వినాయకుడు పైకి రావడం వంటి సెట్టింగ్ భక్తులను ఆకర్షిస్తోంది. జిల్లా ప్రజలు ఈ వినాయడిని చూసేందుకు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు.







దేశాన్ని విభజించేలా రాహుల్‌గాంధీ వ్యాఖ్యలు



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

సుభాష్‌నగర్: అమెరికాలో భారతదేశ పరువు ప్రతిష్ట దెబ్బతీసేలా మాట్లాడిన కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీని దేశం నుంచి బహిష్కరించాలని, దేశాన్ని విభజించేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పానుగంటి సతీశ్‌రెడ్డి విమర్శించారు. నగరంలోని నిఖిల్‌సాయి చౌరస్తాలో బీజేవైఎం ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను గురువారం దహనం చేశారు. ఖలిస్తాన్ వేర్పాటు వాదులకు మద్దతుగా రాహుల్‌గాంధీ మాట్లాడటం సిగ్గుచేటన్నారు. దేశం, హిందుత్వం గురించి ఎవరైనా వక్రబుద్ధితో మాట్లాడితే సహించబోమని, సరైన సమయంలో తగిన రీతిలో బుద్ధిచెప్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో 35వ డివిజన్ కార్పొరేటర్ ఎర్రం సుధీర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్నాటి కార్తిక్, యాదల నరేశ్, జిల్లా ప్రధానకార్యదర్శి ఆమంద్ విజయ్ కృష్ణ, అసెంబ్లీ కన్వీనర్ చిరంజీవి, ఐటీ సెల్ అధ్యక్షుడు విపుల్ రావు, నాయకులు కిరణ్, దండు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ డబ్బుల దుర్వినియోగంపై ఫిర్యాదు



వినతిపత్రం అందిస్తున్న గీతకార్మికులు

ఖలీల్‌వాడి: నగరంలోని టీసీఎస్-3 అధ్యక్షులు కొత్తూరు రవీందర్ గౌడ్ సొసైటీ డబ్బులను దుర్వినియోగం చేస్తున్నారని గీతకార్మికులు ఎక్సైజ్ ఈఎస్ మల్లారెడ్డికి గురువారం ఫిర్యాదు చేశారు. రవీందర్ గౌడ్ డబ్బులను కొందరితో కలిసి వాటాలను పంచుకున్నట్లు ఆరోపించారు. కార్మికులే యజమానులుగా డిపోను నడుపుతున్నామని బయటకు చెబుతూ కార్మికులకు మాత్రం గత సంవత్సరం నుంచి నెలకు రూ. 4 వేలు మాత్రమే ఇస్తున్నట్లు ఈఎస్ దృష్టికి తీసుకువచ్చారు. వచ్చిన లాభాలను కార్మికులకు పంచడం లేదన్నారు. కార్మికులకు చెందిన వాటాలను అక్రమంగా బయట వ్యక్తులకు లక్షల రూపాయలకు అమ్ముకున్నారన్నారు. రవీందర్ గౌడ్ అక్రమాలపై విచారణ జరిపి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు.

డిపో నిర్వహణలో అక్రమంగా చొరబడిన వారిని బయటకు పంపాలని, డిపోను కార్మికులే నిర్వహించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి



నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విలీన దినంగా అధికారికంగా నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ అన్నారు. జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలనకు, రజాకారులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో నాలుగు వేల మంది సీపీఐ కార్యకర్తలు ప్రాణత్యాగం చేశారని అన్నారు. ప్రభుత్వం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని పాఠ్యాంశాలల్లో చేర్చాలని కోరారు. సమావేశంలో వై ఓమయ్య, మంద స్వరూప రాణి, బి రఘురాం, బొంబాయి గంగారాం, అలీ ఇమ్రాన్, పి హనుమాండ్లు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని పులాంగ్ ప్రాంతంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను డీఈవో దుర్గాప్రసాద్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ప్రార్థన సమయంలో పాల్గొని విద్యార్థులు, ఉపాధ్యాయులకు పలు సూచనలు సూచారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

అస్తవ్యస్తంగా పారిశుద్ధ్యం



గూపన్‌పల్లి పరిధిలో రోడ్డుపై నిలిచి ఉన్న వర్షపు నీరు



రోడ్డు మధ్యలో ఏర్పడిన గుంతలు

- ఇబ్బందుల్లో కాలనీవాసులు
- పట్టించుకోని అధికారులు



అపరిశుభ్రంగా ఉన్న డ్రెయినేజీలు

నిజామాబాద్ రూరల్: నిజామాబాద్ మున్సిపల్ పరిధిలోని గూపన్‌పల్లి, గంగస్థాన్ ఫేస్ వన్, టులో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. రోడ్లపై ఏర్పడిన గుంతలతో పాటు, అపరిశుభ్రంగా ఉన్న మురికి కాలువలతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన ఇటువైపు చూడకపోవడంతో వారు ఆందోళన చెందుతున్నారు. గంగస్థాన్ ఫేస్ వన్, ఫేస్ టు, మారుతీ నగర్, శ్రీనివాస్‌నగర్, ముబారక్‌నగర్‌లో వర్షం కురిస్తే రోడ్లపైనే వరద పారుతుండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు మధ్యలో గుంతలు ఉండడంతో గమనించని వాహనదారులు అందులో పడి గాయాలపాలవుతున్నారు. పలు ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న ప్లాట్లలో వర్షపు నీరు నిల్వ ఉండడంతో దోమలు ఆవాసాలు చేసుకుంటున్నాయని సంబంధిత అధికారులు స్పందించి వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నా స్పందించడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

పారిశుద్ధ్యంపై పట్టింపేది



గంగస్థాన్ ఫేస్ వన్, ఫేస్ టు, మారుతినగర్, ముబారక్‌నగర్, శ్రీనివాస్‌నగర్, లక్ష్మీప్రియ నగర్, గూపన్‌పల్లి పరిధి వాసులపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. పారిశుద్ధ్యం పేరుకుపోతున్నా పట్టించుకోవడం లేదు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

– నర్సయ్య, శ్రీనివాస్‌నగర్ కాలనీ వాసి

అంత్యక్రియలకు తప్పని అగచాట్లు

- మృతదేహం ఖననం చేయాలంటే వాగు దాటాల్సిందే..



జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ గ్రామానికి చెందిన అబ్బగోని నారాయణ గౌడ్ ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. పడకల్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. శ్మశాన వాటిక వద్దకు వెళ్లాలంటే వాగు దాటాల్సిందే. వాగు పారుతుండడంతో పాడేను మోయడానికి గ్రామస్తులు ఇబ్బంది పడ్డారు. అధికారులు స్పందించి వాగు వద్ద వంతెన నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి



భోజనాన్ని పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి

డిచ్‌పల్లి: పాఠశాల విద్యార్థులు, అంగన్‌వాడీ పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేకాధికారి యోహాన్ సూచించారు. మండలంలోని ధర్మారం(బి), నడిపల్లి గ్రామాల పరిధిలోని అంగన్‌వాడీ సెంటర్లు, మహాత్మా జ్యోతిభాపూలే గురుకుల బాలుర పాఠశాల, సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాలలను ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి గురువారం సందర్శించారు. ఆయా కేంద్రాల్లో వంటగదులు, మెస్ హాల్స్‌ను తనిఖీ చేశారు. బియ్యం నాణ్యత, వంట గది పరిశుభ్రతను పరిశీలించారు. వానాకాలంలో వైరల్ ఫీవర్స్, సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని, శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సిబ్బందిని ఆదేశించారు.

లింగితండాలో పరిసరాల పరిశుభ్రత

నిజామాబాద్ రూరల్: మండలంలోని లింగి తండాలో పంచాయతీ కార్యదర్శి నిఖిత ఆధ్వర్యంలో జీపీ సిబ్బంది పరిసరాలను శుభ్రం చేశారు. వర్షాలు కురుస్తున్నందున ప్రజలు వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంట్లోని చెత్తను ఇంటింటికి వచ్చే మున్సిపల్ ట్రాక్టర్‌లో వేయాలని కోరారు. దోమల నివారణకు ఫాగింగ్ చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,400	వెండి (కిలో)	88,000
22 క్యారెట్స్	68,635		


– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	15	30
జీరకాయ	60	80	దోసకాయ	20	40
దొండకాయ	40	60	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	120	150	గోబిగడ్డ	20	40
కాకరకాయ	50	80	గోబిపువ్వు	30	50
వంకాయ	40	60	బీట్‌రూట్	30	50
పాలకూర	90	140	కరివేపాకు	40	60
మెంతికూర	90	140	చామగడ్డ	40	60
కొత్తిమీర	150	200	గోరుచిక్కుడు	30	50
పుదీనా	70	90	చిక్కుడుకాయ	70	100
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	సరిపోదా శనివారం - 1.15,7.15 ఉత్సవం(తెలుగు)- 4.20 35 చిన్నకథ(తెలుగు)-10.30
స్క్రీన్-2	భలే ఉన్నాడే -10.30,7.25 మత్తు వదలరా(తెలుగు)-1.30 ఎ.ఆర్.ఎం.3డీ(తెలుగు)-4.20 10.20
స్క్రీన్-3	35 చిన్నకథ - 10.50,1.50,7.30 మత్తు వదలరా-2(తెలుగు)-10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ప్రేమికుడు(తెలుగు)-10.00 మత్తు వదలరా-2-1.30,7.45, 10.45 స్త్రీ(హిందీ)-4.30
స్క్రీన్-2	ఎ.ఆర్.ఎం.3డీ(తెలుగు)-12.15, 7.00 సరిపోదా శనివారం -3.25,10.10
స్క్రీన్-3	భలే ఉన్నాడే(తెలుగు)-10.25,7.30 చిన్నకథ కాదు(తెలుగు)-1.25,10.30 మత్తు వదలరా-2(తెలుగు)-4.30
స్క్రీన్ -4	ఉత్సవం(తెలుగు)-11.00,7.15 తుంబడ్(తెలుగు)-2.00 కళింగ(తెలుగు)-4.40
లలితామహల్	సరిపోదా శనివారం (తెలుగు)
దేవి	మత్తువదలరా-2 (తెలుగు)
నటరాజ్	భలే ఉన్నాడే (తెలుగు)
విజయ్	ఎ.ఆర్.ఎం 3డీ (తెలుగు)

సంక్షిప్తం

పక్కా ప్రణాళికతోనే కౌశిక్ రెడ్డిపై దాడి

నిజామాబాద్‌అర్బన్: బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు పక్కా ప్రణాళికతోనే దాడి చేశారని బీఆర్ఎస్ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు దాదన్నగారి మధుసూదన్ రావు గురువారం పేర్కొన్నారు. ప్రజాపాలన అంటు ప్రజాస్వామ్య విరుద్ధంగా పరిపాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు సమాధి కట్టే రోజు దగ్గర్లో ఉందని అన్నారు. భౌతిక దాడులతో భారాస నోరు మూయలేరని హైదరాబాద్ లాంటి ఆర్థిక నగరంలో అరాచకత్వాన్ని పార్టీ శ్రేణులు సహించబోరని పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సుభాష్‌నగర్: నగరంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్-3 ఏడీఈ పి వీరేశం గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రేణుకనగర్, సీతారాం నగర్ కాలనీ, న్యాల్‌కల్ రోడ్, రోటరీ నగర్, చంద్రానగర్, ఎస్ఆర్ఎం గార్డెన్, నలందా స్కూల్ రోడ్‌లో విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

సీతారాం ఏచూరి మృతికి సంతాపం

నిజామాబాద్ రూరల్: సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు దండి వెంకట్ గురువారం సంతాపం తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వామపక్ష ఉద్యమానికి తీరనిలోటని ఆయన పేర్కొన్నారు.

పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలి



సిరికొండ: ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని పేదలకు ప్రభుత్వమే ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి రమేశ్ డిమాండ్ చేశారు. మండలంలోని పందిమడుగు గ్రామంలో గురువారం నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం హామీలు ఇచ్చిందే తప్ప పేదోడికి ఇల్లు ఇవ్వలేదన్నారు. చీమన్‌పల్లి, పందిమడుగు, పలు గ్రామాల్లో పోడు భూములను కొన్నేళ్లుగా సాగు చేసుకుంటున్నారని, వారికి పట్టాలు ఇవ్వాలని కోరారు. ఆశిష్, దామోదర్, సాయారెడ్డి, రమేశ్, ప్రభాకర్, ఎల్లన్న, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు ఫాగింగ్



డిచ్‌పల్లి: మండలంలోని నడిపల్లి మేజర్ జీపీ పరిధిలో ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శి నిట్టుకిషన్ రావు ఆధ్వర్యంలో సిబ్బంది గురువారం దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టారు. డిచ్‌పల్లి రైల్వేస్టేషన్, బస్టాండ్, నాగ్‌పూర్ గేట్, గాంధీనగర్ కాలనీ, నడిపల్లి లో ఫాగింగ్ నిర్వహించారు. దోమల వల్ల వచ్చే డెంగీ, వైరల్ ఫీవర్స్ రాకుండా ఉండేందుకు నీటి నిల్వ ప్రాంతాలు, డ్రైనేజీలలో ఆయిల్ బాల్స్ వేసినట్లు తెలిపారు.